**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.29-06-2018.**

# <u>ఫేక్ షూరిటీలు పెట్టిన కేసులో నిందితునికి జైలు శిక్ష మరియు జరిమానా</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో 2017వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.435/2017 సెక్షన్ 170, 465, 468, 471 ఐ.పి.సి** కేసులో నిందితుడైన గుంటూరు జిల్లా, బట్టిప్రోలుకు చెందిన శీలం నాగరాజు(47)కు ఈ రోజు అనగా ది.29.06.2018న 3వ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు వారు నిందితునకు ఆరు నెలలు జైలు శిక్ష మరియు రూ.100/- జరిమానా విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, ఎ.సి.బి కోర్టులో నడుస్తున్న పోక్సో యాక్ట్ కేసులో పై నిందితుడు ముద్దయిలకు షూరిటీలు పెట్టు క్రమంలో, రవీంద్ర పాడు జె.డ్.పి.హెచ్ స్కూలులో అటెండర్‌గా పని చేస్తున్నట్లుగా నకిలీ పత్రాలు అయిన శాలరీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు మరియు ఐడీ కార్డులను నకిలీవి తయారు చేసి కోర్డులో షూరిటీగా పెట్టి నట్లు వెల్లడి కావడంతో ఎ.సి.బి కోర్డువారు పెనమలూరు పోలీస్‌స్టేషన్ వారిని దర్యాప్తుకు ఆదేశం ఇవ్వగా పెనమలూరు ఎస్.ఐ శ్రీ తిరుపతిరావు గారు దార్యప్తు చేయగా అవి ఫేక్ డాక్యుమెంట్ అని తేలింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడు శీలం నాగరాజు(47)పై కేసు నిరూపించ బడటంతో, 3వ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ జి.వెంకటేశ్వర్లు గారు ఈ రోజు అనగా ది.29.06.2018న నిందితునకు ఆరు నెలలు జైలు శిక్ష మరియు రూ.100 జరిమానా విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి విజయలక్ష్మీ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పర్యవేక్షణలో, 4 సాక్షులను విచారించడం జరిగింది.

---xx---